మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 18.11.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+4+16/12 Pages: 12 +4+16/12 | సంపుటి (Volume): 13 || సంచిక (Issue): 143 || వెల (Price) రూ.6.50

శనివారం, సూర్యోదయం: 6-22, సూర్యాస్తమయం: 5-40. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: పంచమి ఉదయం 9-18 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ రాత్రి 12-06. వర్జ్యం: ఉదయం 8-54 నుంచి ఉదయం 10-28 వరకు, పునర్ వర్జ్యం తెల్లవారుజామున 3-54 నుంచి తెల్లవారుజామున 5-25 వరకు. రాహుకాలం: ఉదయం 9-12 నుంచి ఉదయం 10-36 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-23 నుంచి ఉదయం 7-08 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-01 నుంచి రాత్రి 7-32 వరకు.






కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంటలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు పోటెత్తిన జనవాహినికి అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

# రెవెన్యూ.. రివర్స్

## సంస్కరణలన్నింటినీ తిరగరాస్తం.. మళ్లీ పాత రికార్డుల పద్ధతి తెస్తం

## కౌలుదారు సహా అన్ని కాలమ్స్ చేరుస్తం.. ధరణిని రద్దు చేస్తం: భట్టి

- కేసీఆర్ అనుమానం అక్షరాలా నిజం
- రైతన్నతో కాంగ్రెస్ పార్టీ చెలగాటం
- పాత రికార్డులు తెస్తే నింపేదెవరు?
- అంటే మళ్లీ రెవెన్యూ సిబ్బంది వ్యవస్థ
- జుట్లు ముడేసి తమాషా చేసే ఎత్తుగడ
- రైతుబంధు భూమికిస్తరా..రైతుకా..!
- రైతుకైతే యజమానికా? కౌల్దారుకా!
- లేక మొత్తం పథకాన్నే ఎత్తిపారేస్తరా?



హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి కేసీఆర్ భయపడిందంతా అవుతున్నది. ఆయన అనుమానమే నిజం అయ్యే ప్రమాదం వచ్చిపడింది. మూడేండ్లపాటు అష్టకష్టాలు పడి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన అత్యుత్తమ రెవెన్యూ సంస్కరణలను మొత్తం తుడిచిపెట్టేస్తామని కాంగ్రెస్ స్పష్టంగా ప్రకటించింది. ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామని చెప్తున్న కాంగ్రెస్.. దాని స్థానంలో మళ్లీ కామందుల కాలం నాటి పటేల్, పట్వారీ వ్యవస్థను తెస్తామని తేల్చిచెప్పింది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఓ టీవీ చానల్ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని కుండబద్ధలు కొట్టినట్టు చెప్పేశారు. 'కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి స్థానంలో భూమాత తెస్తాం. ఇప్పుడున్న ధరణి ఒక సాఫ్ట్‌వేర్. ఇందులో పట్టాదార్ కాలం ఒక్కటే ఉన్నది. దాన్ని మొత్తం తీసేస్తాం. భూ మాత పోర్టల్‌లో గతంలో రెవెన్యూ రికార్డుల్లో ఎన్ని కాలమ్స్ ఉండేవో.. అన్నీ తెస్తాం. పట్టాదారు కాలం, కౌలుదారు › 10వ పేజీలో

# ధరణి పోతే దళారి దందా

## మళ్లీ పాత కథే.. అదే పైరవీలు.. లంచాలు: సీఎం హెచ్చరిక

- ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తారట
- రైతుబంధు, రైతుబీమా ఎట్ల రావాలె?
- మనకు నిధుల కోతపెడుతున్న బీజేపీ
- ఆ పార్టీలకు ఓటెందుకు వేయాలి?
- తెలంగాణ కోసం పుట్టిందే బీఆర్ఎస్
- తొమ్మిదిన్నరేండ్లలో గుణాత్మక మార్పు
- త్వరలో నల్లాల ద్వారా 24 గంటల నీళ్లు
- మైనార్టీలకు రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు
- అభివృద్ధిలో అందరికీ భాగస్వామ్యం
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, పరకాల ఎన్నికల సభల్లో సీఎం కేసీఆర్

### మనల్ని నిండా ముంచింది కాంగ్రెస్సే

"కాంగ్రెసోళ్లు ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తరట. ఈ ధరణిని భూభారతిని చేస్తమని హైదరాబాద్‌లో విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ప్రకటించారు. ఈ భూభారతిని 30 -40 ఏండ్ల క్రితమే తెచ్చారు. దానితో ఏం కాలె.. మళ్లీ పాత కథలే. అదే పైరవీకారులు, అదే లంచాలు, దందాలు, అదే దళారులు. ధరణి తీసేస్తే రైతుబంధు, రైతుబీమా ఎట్లా రావాలె? ధాన్యం కొన్న డబ్బులు తారుమారైతయి. వాటిని కాపాడేటోళ్లు కావాల్నా? కిందిమీద చేసేటోళ్లు కావాల్నా?"

- సీఎం కేసీఆర్

హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తమని మ్యానిఫెస్టోలో పెట్టిండ్రు.. అదే జరిగితే మళ్లీ పైరవీకారులు, లంచగొండులు, దళారుల దందా మొదలవుతుదని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రజలను హెచ్చరించారు. ధరణిని తీసేస్తే రైతుబంధు, రైతుబీమా ఎట్లా రావాలే.. ధాన్యం కొన్న డబ్బులు తారుమారైతయి.. వాటిని కాపాడేటోళ్లు కావాల్నా.. కింద మీద చేసేటోళ్లు కావాల్నా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని, లేదంటే పదేండ్ల కష్టం బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని తెలిపారు. కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, పరకాలలో › 2వ పేజీలో




## ఇండియా టుడే కవర్‌పై హ్యాట్రిక్ కేసీఆర్

- సీఎంపై ఇండియా టుడే కవర్ పేజీ స్టోరీ › 3
- కెన్ కేసీఆర్ డు ఏ హ్యాట్రిక్? శీర్షికతో కథనం
- ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ
- 95-100 సీట్లు గెలుస్తామన్న బీఆర్ఎస్ అధినేత

**కేసీఆర్ ఇంటర్వ్యూ పూర్తిపాఠం రేపటి సంచికలో**

## 42 పేజీలు.. 420 అబద్ధాలు

# చార్‌సౌబీస్ మ్యానిఫెస్టో


- కాంగ్రెస్ పార్టీవి ఆచరణ సాధ్యం కాని హామీలు
- జనం తిరగబడతారనే 24 గంటల కరెంటు చేర్చారు
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను కాంగ్రెస్ కాపీ కొట్టింది
- రాహుల్‌గాంధీ గ్యారెంటీలన్నీ ఎన్నికల గారడీలే
- కర్ణాటకలో అమలు చేయనందుకు సారీ చెప్పాలి
- జనరల్ డయ్యర్‌లా కాంగ్రెస్ నేత చిదంబరం తీరు
- బీజేపీ నేత ఈటల రాజేందర్‌వి ఝూటా మాటలు
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం పక్కా: హరీశ్


హైదరాబాద్/సిద్దిపేట, నవంబర్ 17( నమస్తే తెలంగాణ ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీది చార్ సౌ బీస్ (420) మ్యానిఫెస్టో అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎట్లాగూ గెలిచేది లేదన్న ఉద్దేశంతో 42 పేజీల కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి విశ్వసనీయత లేదని చెప్పారు. ప్రజలు ఎక్కడ కొడతారోనన్న భయంతోనే 24 గంటల కరెంటు ఇస్తామని మ్యానిఫెస్టోలో చేర్చారని దుయ్యబట్టారు. శుక్రవారం ఆయన సిద్దిపేట జిల్లా గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో రోడ్‌షోలు నిర్వహించడంతోపాటు గజ్వేల్‌లో దివ్యాంగుల ఆత్మీయసమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఆర్నెళ్ల క్రితం కర్ణాటకలో కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలు ఎందుకు గెలిపించామా? అని ఇప్పుడు బాధపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్టేనని అక్కడి ప్రజలు చెప్తున్నారని › 3వ పేజీలో




### కాంగ్రెస్ ద్రోహానికి క్షమాభిక్ష లేదు

- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పదే పదే అవమానించడంపై ప్రజల ఆగ్రహం › 4
- కాంగ్రెస్‌ను తెలంగాణ క్షమించదు: కేటీఆర్
- డయ్యర్ సారీ చెప్పినట్టే ఉన్నది: హరీశ్‌రావు
- గాంధీలు క్షమాపణలు చెప్పలేరా?: కవిత
- 'కాంగ్రెస్ మర్డరర్స్' హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్




### ఎస్‌బీఐలో 8,283 జేఏ పోస్టులు

- హైదరాబాద్‌లో 525 ఖాళీలు
- అర్హత వయస్సు 20-28 ఏండ్లు
- డిసెంబర్ 7వరకు దరఖాస్తులు › 8



### 6 నుంచి యూజీసీ నెట్ పరీక్షలు

షెడ్యూల్ విడుదల చేసిన ఎన్టీఏ › 7

### ఏడాది వాడకపోతే యూపీఐ ఐడీ క్లోజ్

- 2023 డిసెంబర్ 31 నాటికల్లా మార్గదర్శకాలు పాటించాల్సిందే
- బ్యాంక్‌లు, యాప్‌లకు ఎన్‌పీసీఐ ఆదేశం › 11



### 20 కల్లా బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తి

కొత్తగా 299 పోలింగ్ కేంద్రాలు: డిప్యూటీ సీఈవో సత్యవాణి › 4